



# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం జనవరి 26 , 2024 — 10 పేజీలు


## ముందుకు సాగని మన ఊరు మన బడి

- పనులు పూర్తయినా మంజూరు కాని బిల్లులు- కొత్త ప్రభుత్వంపైనే ఆశలు



2 లో

## పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనది

❖ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




4 /లో

# ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గౌస్ అలాంతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు.



ఓటర్ల దినోత్సవం సందర్భంగా తీసుకొస్తున్న మార్పులు,సంస్కరణలు, ఓటు హక్కు,దాని ప్రాధాన్యత అంశాలపై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా రంగోలి పోటీలు,నూతన ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ, సీనియర్ సిటిజన్లకు సన్మానం, పాఠశాలలు,కళాశాల స్థాయిలోని పిల్లలకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు వంటి కార్యక్రమాలను నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వృద్ధులకు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరికి వెళ్లి ఓటు వేసే విధంగా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఓటు హక్కు పై కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత,విద్యార్థులు ఓటు ప్రాధాన్యతపై అవగాహన ప్రదర్శనలు ఆహ్వానితులను అలరించాయి. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లను శాలువాతో సన్మానించారు. ఓటరు అవగాహనపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో ఓటు హక్కు వినియోగం, నమోదుపై నిర్వహించిన బైక్ ర్యాలీని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి జెండా ఊపి ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి కలెక్టర్ చౌక్, తెలంగాణ చౌక్,వినాయక్ చౌక్, నేతాజీ చౌక్,పంజాబ్ చౌక్ మీదుగా జడ్పీ కార్యాలయ సమావేశ మందిరం వరకు సాగిన బైక్ ర్యాలీలో కలెక్టర్, ఎస్పీ,అటవీ అధికారి, పోలీస్, ఎన్సిసి,వివిధ వర్గాల ప్రజలు, అధికారులు,యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్, డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ ఇ.విష్ణువర్ధన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, జిల్లా అధికారులు,పాఠశాలలు,కళాశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.








సూర్య

శుక్రవారం, 26 జనవరి 2024

# ముందుకు సాగని మన ఊరు మన బడి



## - పనులు పూర్తయినా మంజూరు కాని బిల్లులు
## - కొత్త ప్రభుత్వంపైనే ఆశలు

**ఆదిలాబాద్ జనవరి 24 సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గత ప్రభుత్వం మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి.నిధుల కొరతతో పనులు ముందుకు సాగడం లేదు.కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణాలోపంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. అనేక పాఠశాలల్లో పనులు ప్రారంభించిన అవి మధ్యలోనే నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జిల్లాలో 678 పాఠశాలలు ఉండగా మొదటి దశలో 237 పాఠశాలలను ఎంపిక కాగా వాటిలో ఇంకా 61 పాఠశాలల పనులు పూర్తి అయ్యాయి.176 పాఠశాలల్లో పనులు నత్త నడకగా కొనసాగుతున్నాయి. జిల్లాలోని 18 మండలాలలో మొదటి దశ కింద 237 పాఠశాలలను ఎంపిక చేశారు. అందులో 61 పాఠశాలలకు టెండర్లు కాగా మిగలిన పాఠశాలలకు మాత్రం ఇంకా పనులు కావాల్సి ఉంది.గత ఏడాది మార్చి, ఏప్రిల్లో అధికారులు సమీక్ష జరిపి జూన్లో పాఠశాలల ప్రారంభంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించినా విద్యాసంవత్సరం పూర్తి కావస్తున్నప్పటికీ ఇంకా పనులు పూర్తి కాలేదు. కొత్త ప్రభుత్వం బడుల బలోపే తానికి చిత్తశుద్ధితో ఉందని సీఎం ప్రకటించిన నేపథ్యంలో మన ఊరు మన బడి పథకాన్ని కొనసాగిస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ కొనసాగిస్తే తక్షణమే నిధులు కేటాయిస్తే రాబోయే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికే టెండర్లు పూర్తయిన పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా జరిగాయి. కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను చేసేందుకు చేతులెత్తేశారు. కొన్ని పాఠశాలలకు టెండర్లు పూర్తయినా నిధులు విడుదల కాకపోవడంతో పనులను మధ్యలోనే ఆపివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొత్త ప్రభుత్వంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం,మన ఊరు మన బడి పనులపై సమీక్షించే వారు లేకపోవడంతో పనులన్నీ నిలిచిపోయాయి.

### అసంపూర్తిగా పనులు

జిల్లాలో 237 ప్రభుత్వ పాఠశాలలు మన ఊరు మన బడి కింద ఎంపిక చేయగా 61 పాటశాలలో పూర్తి కాగా ఉపాధి హామీ నిధులతో కొనసాగుతున్న పనులు ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో పనులు పూర్తికాలేదు.ఎన్నికలకు ముందు కొన్ని నియోజకవర్గాలలో కొన్ని పాఠశాలలకు గత ప్రభుత్వం హడావిడిగా పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు నిర్వహించింది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇంకా చాలాచోట్ల పనులు అసంపూర్తిగానే ఉన్నాయి.చాలాచోట్ల పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలివేయడంతో వాటి మధ్యే విద్యార్థులకు పాఠాలు చెప్పే పరిస్థితి నెలకొంది.గదులు లేక ఆరు బయటే విద్యార్థులు చదువుకునే పరిస్థితి ఉండగా మధ్యాహ్న భోజన షెడ్ల నిర్మాణం,వంట గదుల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు.జిల్లాకేంద్రంలో బాలికల పాఠశాల పూర్తిగా శిధిలావస్థలో ఉండగా గత యేడాదే పనులు చేపట్టాల్సి ఉండగా టెండర్ కాకపోవడంతో పనులు ప్రారంభంకాలేదు. ప్రస్తుతం టెండర్ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించడంలేదు.పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు మధ్యలోనే పనులు నిలిపివేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. జిల్లా వ్యాప్తంగా చాలా పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కొన్నిచోట్ల టైల్స్,మరికొన్ని చోట్ల మరుగుదొడ్లు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితులున్నాయి. కొన్నిచోట్ల ఎలక్ట్రిసిటీ పనులు కూడా పూర్తి కాలేదు.చాలా పాఠశాలలో తాగునీటి తోపాటు ఇతర ఇబ్బందులు ఉన్నాయి.

### పనులు కొనసాగుతున్నాయి.
### - జె నారాయణ సెక్టోరల్ అధికారి

గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులు ఇంకా చాలా పాఠశాలల్లో పూర్తి కాలేదు.నిధుల కొరత ఉంది. కొత్త ప్రభుత్వానికి మన ఊరు మన బడి పనుల పురోగతిపై నివేదిస్తాం. ఇప్పటి వరకు టెండర్లు పూర్తయిన పాఠ శాలలు అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తయ్యేలా అన్ని చర్యలు చేపడుతున్నాం. పనులు కూడా పూర్తి ! కాలేదు. చాలా వరకు పాఠశాలల్లో తాగునీటి,తోపాటు ఇతర ఇబ్బందులు ఉన్నాయి.



# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**సిరికొండ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సిరికొండ మండలకేంద్రంలో,జిల్లా పరిషత్ పాఠశాల నుంచి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఉపాధ్యాయుల విద్యార్థులు ప్రతిజ్ఞ చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ నర్మద పెంటన్న,తహశీల్దార్ ప్రవీణ్ కుమార్,ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా యువకులు యువకులు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఉపేందర్,విలాష్, జూనియర్ అసిస్టెంట్ ఉమారాణి, అమోల్,రాజేశ్వర్,వసంతరావు, ఉపాధ్యాయుడు.బిఎల్ఓ రాణి, యువకులు పాల్గొన్నారు.



## బలమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కు-మంచిర్యాల ఆర్డీవో రాములు

**మంచిర్యాల టౌన్, జనవరి 25 సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు. స్థానిక ఐబీ నుండి ఐబి చౌరస్తా మంచిర్యాల ఆర్డీవో రాములు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, ఎన్నికల పై యువతి, యువకుల్లో ఆసక్తి పెంచేందుకు, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకులు ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు ప్రతి




సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని, జనవరి 25,1950న కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఏర్పడిన రోజు అని, దాన్ని గుర్తు చేసుకుంటూ 2011 వ సంవత్సరం నుండి జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కును ప్రాథమిక హక్కుగా భావించాలని ఆర్డిఓ కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ శిక్షణ కార్యక్రమానికి బయలుదేరిన మంచిర్యాల పార్టీ శ్రేణులు



**మంచిర్యాల టౌన్,జనవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాద్ ఎల్ బి నగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ,డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో హైదరాబాద్కి బయలుదేరిన మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**బజార్ హత్నూర్ ,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్**

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం,జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా,ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలని, కళాశాల ప్రిన్సిపల్ సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి జ్ఞానేశ్వర్ షిండే ఓటర్స్ ప్రతిజ్ఞను విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపకులు గంగాధర్, భీమేష్,నవీన్ రెడ్డి ,అశోక్ రెడ్డి, శ్రీనివాస్,వనజ, ప్రదీప్,సుభాష్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# 100 మంది పేదలకు సొంత డబ్బులతో భీమా పాలసీ కట్టిన జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి






**- వచ్చే ఐదు సంవత్సరాలు కూడా 100 మందికి భీమా పాలసీ కట్టిస్తానని హామీ ఇచ్చారు**

**తలమడుగు,జనవరి25,సూర్య మేజర్ న్యూస్**

భీమా పాలసీ ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని మండల జడ్పిటిసి గొక గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యడి గ్రామంలో తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి తన సొంత డబ్బులతో వడ్డెర,బుడగ జంగం సామాజిక వర్గాలకు చెందిన 100 మంది లబ్ధిదారులకు రూ.200 తో పోస్ట్ ఆఫీస్ పోస్ట్ ఆఫీస్ ఓపెన్ చేయించి రూ.520 ప్రీమియంతో భీమా పాలసీని చేయించడమే కాకుండా రానున్న 5 సంవత్సరాలు కూడా తనే బాధ్యత తీసుకొని తన డబ్బులతో రెన్యువల్ చేయిస్తానని హామీ ఇచ్చారు. పోస్టల్ జిల్లా అధికారి విజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో జడ్పిటిసి తన డబ్బులతో నిరుపేద కుటుంబాలకు బీమా పాలసీ కట్టించడం హర్షనియమని అంతేకాకుండా ఐదు సంవత్సరాలు కూడా తనే భరిస్తానని చెప్పడం అభినందనీయమని కొనియాడారు. ఈ పాలసీ ఎలా ప్రజలకు ఉపయోగపడుతుందని అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. ఈ పాలసీ తీసుకొని చనిపోయిన వ్యక్తికి నామిని ఎవరైతే ఉంటారో వారికి రెండు నెలల్లోనే రూ.10 లక్షలు అందుతాయని అన్నారు. జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా నాకు తోడుగా ఉన్న ఈ సామాజిక వర్గాలు నిరుపేద కుటుంబాలు ఉంటాయని గత కొన్ని రోజులుగా అనుకుంటున్న ఏదో ఒక సహాయం చేయాలని ఈ విధంగా బీమా పాలసీ కట్టించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఐదు సంవత్సరాలు కూడా నేనే రెన్యువల్ చేయిస్తూ మీకు అండగా నిలుస్తానని అన్నారు అంతేకాదు ఈ గ్రామంలో



ఎంతోకాలంగా జీవిస్తున్న ఓ నిరుపేద సామాజిక వర్గానికి అతి త్వరలో స్థలాన్ని కొని 50 పైగా ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. నాకు అండగా ఉన్న ప్రజలకు చిరు సహాయంగా ఈ సేవలందిస్తున్నానని పేదలకు సహాయం చేయడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోతరెడ్డి,జడ్పిటిసి గణేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రాజేశ్వర్, పోస్టల్ అధికారులు విజయ్ కుమార్ జాదవ్, పురుషోత్తం, పోస్ట్మాన్ శ్రీనివాస్, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్ నాయకులు రమేష్ రెడ్డి వెంకట్ యాదవ్ వెంకట్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి సాంబశివ బాలాజీ నారాయణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా 28వ అఖండ హరినామ యజ్ఞోత్సవం

**తలమడుగు,జనవరి25,సూర్య మేజర్ న్యూస్**

మనసులో ఉన్న బాధలన్నీ ఆధ్యాత్మికంలో కరిగిపోతాయని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని పల్లి బి తాండ గ్రామంలోని నారాయణ బాబా ఆలయంలో 28వ అఖండ హరినామ యజ్ఞోత్సవ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరు కావడం జరిగింది ఆయనపై పూల వర్షంతో సాదరంగా డప్పు చప్పులెను స్వాగతం పలికారు. ప్రతి





ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో ఉండాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆలయ కమిటీ వారు వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మండల కన్వీనర్ వెంకటేష్ నాయకులు కిరణ్ కుమార్ కేదారేశ్వర్ రెడ్డి ప్రకాష్ అభిరామ్ రెడ్డి గంగాధర్ రంజిత్ రెడ్డి సునీత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాంబాయి పల్లవి దేవరావు స్వామి రామ్ కిషన్ వామన్ సంతోష్ అజయ్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా 14వ జాతీయ ఓట్ల దినోత్సవ వేడుకలు



**తలమడుగు,జనవరి25,సూర్య మేజర్ న్యూస్**

18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రాజమోహన్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు మానవుల హక్కు నినాదాలు చేస్తూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజమోహన్ ఎంపీడీవో రమాకాంత్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రావు సీనియర్ అసిస్టెంట్ అజీమ్ ఎస్ఎంసి చైర్మన్ గంగన్న ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి లలిత రెడ్డి రాజేందర్ సుమలత మురళీధర్ నాగేష్ రెవెన్యూ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**బజార్ హత్నూర్ ,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్**

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం,జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా,ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలని, కళాశాల ప్రిన్సిపల్ సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి జ్ఞానేశ్వర్ షిండే ఓటర్స్ ప్రతిజ్ఞను విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గంగాధర్, భీమేష్,నవీన్ రెడ్డి ,అశోక్ రెడ్డి, శ్రీనివాస్,వనజ, ప్రదీప్,సుభాష్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి.ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్

కంది పంట అమ్మేందుకు వచ్చే రైతులకు మార్కెట్ యార్డు లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది చూసుకోవాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.గురువారం బోథ్ మండలకేంద్రంలోని మార్కెట్ యార్డులో కందుల కొనుగోళ్ళ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుల కొనుగోళ్లలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,సకాలంలో వారికి డబ్బులు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో,జెడ్పిటిసి సంధ్యారాణి సర్పంచి సురేందర్ యాదవ్, మార్కెట్ చైర్మన్ రుక్మన్ సింగ్,నేరడిగొండ మండల ఎంపిపి రాథోడ్ సజన్,మార్కెట్ ప్రధాన కార్యదర్శి దేవన్న, పి.ఎ.సి.స్ చైర్మన్లు ప్రశాంత్,కిశోర్ సింగ్, సంబంధిత శాఖ అధికారులు,పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## కోసు పటేల్ గూడలో ఘనంగా కుమరం వంశీయుల పెర్సపెన్ ఊరేగింపు

**సిరికొండ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కోసుపటేల్ గూడ,గ్రామంలో కుమరం వంశీయుల పెర్సపెన్ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.కుమరం వంశీయులు,ప్రతీ సంవత్సరం ఆనవాయితీగా,సంస్కృతీ సంప్రదాయ పద్ధతిలో పెద్ద దేవుడు జరుపు కుంటారు ఊరేగింపు జరుపుకొని మహిళలు నైవేద్యాలు సమర్పించారు.సాయంత్రం పొలిమేరలో దట్టమైన అడవిలో ఉన్న పెర్సపెన్ దేవుడినికి గంగా స్నానం (తుమ్ ఇవ్వడం) చేయించి





తిరిగి కోసు పటేల్ గూడ గ్రామానికీ చేరుకొని రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, ప్రత్యేక దూప దీప నైవేద్యాలు సమర్పించారు. సాంప్రదాయ ప్రకారం కుటుంబాలు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెర్సపెన్ కుమరం భీంరావ్,కటోడ,కుమరం కోసెరావ్, కటోడ,కుమరం సోనెరావ్, కటోడ, గ్రామ పటేల్ కుమరం రావుజీ దేవరి కుమరం జంగుబాపు మహాజన్ కోరేగ వాగు గ్రామ పెద్దలు కుమరం యాదవ్ రావ్.పెందుర్ చందు పెందుర్ జంగు కటోడ పెందుర్ ఆనందరావు. కుమరం రఘు. కుమరం జనార్దన్. శివకుమార్. లక్ష్మణ్ సాయి కిరణ్. గ్రామస్తులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## కుర్చీలు కర్పెట్ల విరాళం

**తలమడుగు,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్ :**

తలమడుగు మండల కేంద్రంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకి హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ అల్లూరి మధుకర్ రెడ్డి రూ.10000 వేల విలువగల 20 కుర్చీలను అందించగా అదే పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అటువంటి నేతుల గంగన్న రూ.5000 వెలు విలువగల రెండు కార్పెట్లను పాఠశాలకు విరాళంగా అందజేసి ఉదారత చాటుకున్నారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రావు, ఉపాధ్యాయులు వారి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.




## పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనది

### ❄ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్ :**

దేశ పౌరులకు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని, 18 సం.లు వయస్సు కలిగిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొంది ఎన్నికల సమయంలో ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన 14వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వీడియో ద్వారా భారత ఎన్నికల సంఘం కమీషనర్ రాజీవ్ కుమార్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1950 జనవరి 25వ తేదీన ఎన్నికల సంఘం స్థాపించబడిందని, ప్రపంచంలోనే మన దేశం అని పెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉందని, 96 కోట్ల మంది ఓటర్లకు 1 కోటి 25 లక్షల పోలింగ్ అధికారులు, సిబ్బందితో 12 లక్షల పోలింగ్ కేంద్రాల ద్వారా ఎన్నికలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో ఎక్కడా కూడా రీ-పోలింగ్కు అవకాశం లేకుండా ఎన్నికలు జరిగాయని, ఇది ఎన్నికల సంఘం నిబద్ధతతో కూడిన విజయమని అన్నారు. 18-19 సంవత్సరాలు నిండిన యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఒక్క ఓటుతో గెలుపు, ఓటములు స్థానాలు మారుతాయని, అతి పెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారతదేశంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియను విదేశాలు ఆదర్శంగా తీసుకోవడం గర్వంగా ఉందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో వయస్సు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ఖచ్చితంగా వినియోగించుకోవాలని, ఓటు లేని వారు వారి వివరాలను జాబితాలో నమోదు చేసుకోవాలని తెలిపారు. యువ ఓటర్లు తమ స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఖచ్చితంగా ఓటు వేసేలా ప్రోత్సహించాలని అన్నారు.






జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అర్హత గల వారు స్వచ్ఛందంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. 18 సం.ల వయస్సు నిండిన తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని, ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలమని అన్నారు.అనంతరం 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని “ఓటు లాంటిది ఇంకొకటి లేదు - నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను” అనే నినాదంతో అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. నూతనంగా ఓటు నమోదు చేసుకున్న వారికి ఎపిక్ కార్డులు పంపిణీ చేయడంతో పాటు ఓటరు దినోత్సవంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కళాశాలల, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు జంతు సంక్షేమానికి సహకరించాలి..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్ :**

జంతు సంక్షేమాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా పశు వైద్య, సంవర్ధశాఖ సంయుక్త సంచాలకులు డా? రమేష్తో కలిసి జంతు హింస నివారణ సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగుపర్చడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండటం ప్రతి పౌరుడి విధి అని, వీధి కుక్కల పట్ల సానుభూతితో వ్యవహరించాలని అన్నారు. కుక్క కరిచిన వెంటనే గాయాన్ని శుభ్రంగా కడగాలని, ఆసుపత్రికి వెళ్ళి వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు క్రమం తప్పకుండా రేబిస్ వ్యాధి టీకాలను వేసుకోవాలని తెలిపారు. జంతువుల సంరక్షణ కోసం ప్రభుత్వం జాతీయ జంతు కళ్యాణ మండలిని స్థాపించడం జరిగిందని, ప్రతి రాష్ట్ర జంతు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి జంతు సంక్షేమ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా జిల్లా జంతు హింస నివారణ సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జంతు హింసకు పాల్పడినా, వాటి ఆవాసాలను ధ్వంసం చేసినా, వాటి సంరక్షణకు సేవ చేస్తున్న వారిని అడ్డుకొని ఇబ్బందిపెట్టినా శిక్షార్హులని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలి




**నేరడిగొండ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**

వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కెఎన్ఆర్,సంస్థ మేనేజర్ సూర్యనారాయణ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని పార్కింగ్ ప్రదేశాల్లో వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను పదేపదే ఓవర్ టెక్ చేయకూడదని సూచించారు. అదేవిధంగా వాహనాలను, పార్కింగ్ ప్రదేశాల్లోనే ఆపాలని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనైనా సెల్ ఫోన్లు వాడకూడదని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో,కె ఎన్ ఆర్ ప్రాజెక్టు బాధ్యులు రామ్మోహన్ రెడ్డి, పూస పత్రి దినేష్, పెట్రోలింగ్ సిబ్బంది శివరాజ్, బాలకృష్ణ, భూమన్న, పాల్గొన్నారు.

# ఓటు హక్కును కలిగి ఉన్న అందరు సద్వినియోగం చేసుకోవాలి

## ఘనంగా జాతీయ ఓటు హక్కు దినోత్సవం



**బోథ్ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**

ఓటు హక్కును కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని.తహశీల్దార్ సుభాష్ చందర్,కోరారు 14వ,జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బోథ్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నుండి గ్రామములోని వీదుల గుండా ఓటు హక్కు చైతన్య ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో ఓటరులచే ప్రతిజ్ఞ చేయించారు.తహశీల్దార్ మాట్లాడుతు ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ పేర్లను ఓటర్ జాబితాలో నమోదు చేయించుకోవాలని కోరారు ఈ సందర్భంగా యువ ఓటర్లు, ఉత్తమ బూత్ స్థాయి అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎస్ ఐ రాము,శ్యామ్, కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చోడ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్,**

ఇచ్చోడ మండల కేంద్రములోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో నిర్వహించిన కందుల కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ప్రారంభించారు.రైతులకు సన్మానం చేసి మాట్లాడారు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రైతుల కందులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందించాలి అని అన్నారు. రైతులు అందరూ కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు మండల బిఆరెస్ పార్టీ నాయకులు, అధికారులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ మీటింగ్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**కడెం,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్సన్ మీటింగ్ కి ఖానాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపు మేరకు కడెం దస్తురాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు నాయకులు హాజరైనారు ఈ సందర్భంగా మీటింగ్ కి హాజరైన అఖిల భారత కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు రేవంత్ రెడ్డి శ్రేణులని ఉద్దేశిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలు కి బూత్ స్థాయి లో పని చేయాలని కాంగ్రెస్ శ్రేణులకి పిలుపునిచ్చారు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి కడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ దస్తురాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గం మల్లేష్ నాయకులు వాజిద్ ఖాన్ భూషణ్ కట్ల సాగర్ రహీమ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నస్పూర్ పట్టణ అధ్యక్షులుగా సత్రం రమేష్




**శ్రీరాంపూర్, జనవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎర్రబల్లి రఘునాథ్ ఆదేశాల మేరకు నస్పూర్ పట్టణ అధ్యక్షుల్నుగా సత్రం రమేష్‌ను ఎన్నుకొని గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు నామీద నమ్మకముతో ఈ బాధ్యత అప్పగించారని రాబోయే ఎంపీ ఎలక్షన్లో బూత్ లెవల్ స్థాయి నుంచి కృషి చేస్తామని, నా మీద ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నాకు ఈ బాధ్యత అప్పగించిన జిల్లా అధ్యక్షులకు, పార్టీ సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిట్టపల్లి మొగిలి, కమలాకర్ రావు, ఆకుల నరేందర్, సదానందం, తిరుపతి, శ్రీనివాస్, బద్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్**

కుభీర్ మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్మించిన చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విద్యార్థులు పూలవర్షం,స్కౌటు వందనంతో స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞాన ప్రదాయిని శారదా దేవి ఆశీస్సులతో ఏకాగ్రత,పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు పొందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ప్రజా ప్రతినిధులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు,ఉన్నారు.



# రెవెన్యూ ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్తో కలిసి రెవెన్యూ ఉద్యోగులతో కలిసి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో 2024 క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు విధులు బాధ్యతగా నిర్వహిస్తూ ప్రజలతో జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. మధుసూదన్, రాష్ట్ర కార్యదర్శి, బెల్లంపల్లి డివిజనల్ పరిపాలన అధికారి శ్రీనివాస్ రావు దేశ్పాండే, జిల్లా కార్యదర్శి కృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది, ట్రెసా నాయకులు శ్రీనివాస్, గోవింద్, మధుసూదన్, చంద్రశేఖర్ సంబంధిత రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనది




**కడెం,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్**

భారత ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవడం తమ బాధ్యతగా భావించాలని కడెం తాసిల్దార్ సుజాత అన్నారు గురువారం ఉదయం 10:30 గంటలకు నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులచే కడెం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మానవహారం చేపట్టారు అనంతరం ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ సుజాత మాట్లాడుతూ దేశంలో పాలన వ్యవస్థ సక్రమంగా నడిపించడానికి ప్రతి ఓటరు తమ ఓటు అక్కు వినియోగించుకోవాలన్నారు ప్రతి పౌరుడు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకొని దేశ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కడెం ఎంపీడీవో వెంకటేశ్వర్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు కళాశాల పాఠశాల రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ పరీక్షలు

**భైంసా,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం దేగాం గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం పాఠశాల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ మాట్లాడుతూ ఈ పరీక్ష ద్వారా విద్యార్థులలో ఉన్న జ్ఞాపకశక్తి,ప్రజ్ఞా బహిర్గతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాజిరెడ్డి,రాములు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

**నేరడిగొండ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని తహశీల్దార్ సంతోష్



రెడ్డి కోరారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలకేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఓటు చైతన్య ర్యాలీ నిర్వహించి ఓటు వినియోగం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఎలాంటి ఒత్తిడికు గురికాకుండా, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు,తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెంట వెంకట రమణ, ప్రధానోపాధ్యాయురాలు పద్మ,ఆర్ ఐ నాగరావ్,పంచాయతీ కార్యదర్శి రాఘవ,బిఎల్ ఓ,లు పోశెట్టి, శ్యామ్,సిబ్బంది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కొలం గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలి

## -లక్ష రూపాయల విలువ గల దుప్పట్ల పంపిణీ

## -అదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ అలం

**ఇంద్రవెల్లి,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్ :**

కొలం గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్ని అదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. గురువారం మండలంలోని సమక్క పరిధిలోగల పాటగూడ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ అలం హాజరయ్యారు. ముందుగా ఆ గ్రామ మహిళలు ఎస్పీకి మంగళ హారతి యిచ్చి గుస్సాడి నృత్యాల నడుమ కొలం గిరిజనుల సంస్కృతీ సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలం గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా యువత విద్య పైన ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. సంస్కృతీ సంప్రదాయాల తో పాటు విద్య కూడా చాలా అవసరమన్నారు. పోలీసులు మీకోసం పనిచేస్తున్నామని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. కొలం గిరిజనుల అభివృద్ధి కోసం తను ఎల్లపుడూ అండగ ఉంటానన్నారు. జిల్లాకు రాకముందు ఇక్కడ పనిచేసి అనుభవం ఉన్న అధికారులతో సమీక్షించి వచ్చానన్నారు. ఈ జిల్లాకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కొలం గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదుపరి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభా స్థలి వద్ద లక్ష రూపాయల విలువ గల మూడు వందల దుప్పట్లను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ రెడ్డి, సిఐ రామకృష్ణ, ఎస్సై డీ,సునీల్ ఎంపిటిసి మడవి భీం రావ్,గ్రామ పటేల్ లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.





## సామాజిక కార్యకర్తకు ఘనంగా సన్మానం

**కుబీర్,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్**

కుభీర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సరస్వతి అమ్మవారి విగ్రహ అవిష్కరణకు విచ్చేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సామాజిక కార్యకర్త,కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిస్తే భైంసా పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయం నుండి సారంగాపూర్ హనుమాన్ ఆలయం వరకు పాదయాత్ర చేస్తానని మొక్కుకొని,ఇటీవలే పాదయాత్ర పూర్తి చేసి తన మొక్కును చెల్లించుకుని, తనపై ఉన్న అభిమానాన్ని చూపించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీలు జ్యోతి నాగేష్,బి.విఠల్,ఎస్.మల్లన్న, బాసర జడ్పిటిసి రమేష్,ఎంఈఓ చంద్రకాంత్,ప్రధానోపాధ్యాయులు సాయన్న,నాయకులు ప్యాట లక్ష్మణ్,ఏ.దత్తాత్రి,బి.శేఖర్,గులాబ్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.



## గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

**శ్రీరాంపూర్, జనవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

భారతదేశ 75వ గణతంత్ర వేడుకల నిర్వహణకు శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి అధికారులు సర్వం సిద్ధం చేశారు న్యూ నాగార్జున కాలనీ ఆర్ అండ్ ఆర్ సింగాపూర్ కాలనీలకు సమీపంలో నూతనంగా నిర్మించిన ప్రాణహిత స్టేడియంలో మొట్టమొదటిసారిగా గణతంత్ర వేడుకలను సింగరేణి యాజమాన్యం నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో అధికారులు స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేశారు. నేడు జరగనున్న గణతంత్ర వేడుకలకు ఏరియా జీఎం సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు అనంతరం ఏరియా ఉత్తమ ఉద్యోగులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేస్తారు. గణతంత్ర వేడుకలలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



## ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసిన యువకుడు

**భైంసా,జనవరి 25,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ప్రభుత్వాసుపత్రిలో నవనీత అనే గర్భిణీ స్త్రీకి అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం అయ్యింది.వెంటనే ఆస్పత్రి సిబ్బంది సురేష్ వాట్సాప్ బ్లడ్ గ్రూప్‌కు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న భైంసా పట్టణ యువకుడు పిప్పరోల్లా వెంకటేష్ రక్తనిధి కేంద్రానికి వచ్చి ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకుడిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది శ్రీనివాస్,ఆశ వర్కర్ లావణ్య అభినందించారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకం

**ముధోల్, జనవరి25,సూర్య మేజర్ న్యూస్**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని తహసిల్దార్ లింగమూర్తి, ఎంపిడిఓ శ్రీనివాస్ రావ్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దారు కార్యాలయ నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ చౌక్ సమీపంలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. పాలకులను నిర్ణయించే శక్తి ఓటర్లకే ఉందని గుర్తు చేశారు. ఓటుహక్కుపై అవగాహన కల్పించేందుకు ఏటా జనవరి 25న ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మోహన్ సింగ్, పశు వైద్యశాల డాక్టర్ గోపాల్ మహాజన్, ఏఎస్ఐ భాను,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అధ్యాపకులు నరేష్, టి.లక్ష్మణ్, సిహెచ్ రాజేందర్ సి,విజయ్ కుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాలోడ్ సాయినాథ్, ఉపాధ్యాయులు అర్.నరేందర్, మాధవ్, ఏం,సంజయ్ కుమార్, లక్ష్మి, ఎన్.శ్యామ్, వవర్ రమేష్,గంగుల చిన్నన్న, రవీందర్, కస్తూర్బా గాంధీ ప్రధానోపాధ్యాయులు అలేఖ్య,ఐకేపీ కార్యాలయ ఎపిఎం నారాయణరెడ్డి. సీసీ భోజన్న,సాయినాథ్,హైదర్,సవిత, అకౌంటెంట్ దత్తత్రి,ఆయా పాఠశాల కార్యాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గణతంత్ర వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ఆదిలాబాద్ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్:**

గణతంత్ర వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు పోలీస్ పరేడ్ మైదానాన్ని అధికారులు ఏర్పాటు సిద్ధం చేసిన.ఏర్పాట్లను జిల్లా ఎస్పీ గౌస్ అలంతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. కాగా పరేడ్ మైదానాన్ని అన్ని హంగులతో పోలీస్ అధికారులు సిద్ధం చేయగా శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.రంగురంగులతో మైదానాన్ని ముస్తాబు చేయగా ముఖ్య అతిథులకు, ప్రజలకు, విద్యార్థులకు వేడుకలను తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు.జాతీయ పతాకం ఆవిష్కరణ పూర్తి కాగానే పోలీసులు ప్రత్యేక కవాతు అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వం ద్వారా జిల్లాలో చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రసంగం ఉంటుంది. తిరిగి ఆయా శాఖల ద్వారా ఉత్తమ సేవలకుగాను ఉద్యోగులకు అధికారులకు, ప్రశంస పత్రాలను అందజేస్తారు, జిల్లా పోలీసులు ప్రత్యేక కవాతు అనంతరం జిల్లా,కలెక్టర్ ప్రభుత్వం ద్వారా జిల్లాలో చేపట్టిన,సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రసంగం ఉంటుంది.తిరిగి ఆయా శాఖల ద్వారా ఉత్తమ,సేవలకుగాను అధికారులకు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి ప్రశంస,పత్రాలను అందజేయనున్నారు ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ముధోల్, జనవరి 25 ,సూర్య మేజర్ న్యూస్**



కుబీర్ మండల కేంద్రంలోని ప్రాథమిక రైతు వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అధిక శ్రమ, దూరభారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో పీఏసీఎస్ చైర్మన్, మార్క్ ఫెడ్ డైరెక్టర్, మండల వ్యసాయ అధికారులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సర్పంచులు, మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సంఘ భవన నిర్మాణానికి ప్రొసిడింగ్ కాఫీ అందజేత

**ముధోల్, జనవరి 25,సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో పద్మశాలి సంఘ భవన నిర్మాణం కోసం గురువారం మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విట్టల్ రెడ్డి చేతుల మీదుగా రూ.2 లక్షల 50 వేల రూపాయల ప్రొసిడింగ్ కాపీని సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పి నిధుల కింద సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంగీత మరిబా, పిఏసిఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ఆరిపోద్దిన్, నాయకులు సుధాకర్ , రాజేశ్వర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు దాసరి నవీన్, బిఆర్ఎస్ నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఆంజనేయులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మందమర్రి టౌన్, జనవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల పాత బస్టాండ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుంచాల ఆంజనేయులు కుటుంబానికి గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దుర్గయ్య మాట్లాడుతూ ఆంజనేయులు సంఘంలో కోశాధికారిగా బాధ్యతలు నిర్వహించారని, ఆంజనేయులు మరణం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు కుటుంబ సభ్యులకు సంఘం ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ధర్మయ్య, సభ్యులు చంద్రయ్య, లింగయ్య, మొగిలి, జనార్దన్ లు పాల్గొన్నారు.



## ప్రైవేట్ వైద్యుల సంఘం అధ్యక్షుడిగా కట్ల శ్రీనివాస్

**మందమర్రి జనవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడిగా కట్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గురువారం పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో శ్రీనివాస్ ఆయన ప్రత్యర్థి రవీందర్ పై 15 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా శంకర్, లక్ష్మణ్, సాంబమూర్తి లు వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ లో మొత్తం 45 మంది సభ్యులు ఉండగా శ్రీనివాస్ కు 30ఓట్లు పోల్ కాగా ఆయన ప్రత్యర్థి రవీందర్ కు 15 ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. అనంతరం ఎన్నికల్లో గెలుపొందిన కట్ల శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధితో పాటు సభ్యుల హక్కుల ధ్యేయంగా పనిచేస్తానని, తనపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన సభ్యులందరికీ ఋణపడి ఉంటానని తెలిపారు. ఎవరికీ ఎలాంటి సమస్య ఉత్పన్నమైన, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్ఎంపి, పిఎంపి సభ్యులందరూ ఒకే కుటుంబముగా ముందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. త్వరలోనే సభ్యులతో సమావేశం నిర్వహించి, సమిష్టి ఆలోచనలతో విధివిధాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## బూత్ స్థాయి నాయకుల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

### - రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### - ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**మందమర్రి టౌన్, జనవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల ముగిసిన శాసనసభ ఎన్నికల్లో బూత్ స్థాయి నాయకుల కష్టం వల్లనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బూత్ లీడర్ కన్వెన్షన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో మండలం, పట్టణంలోని పోలింగ్ బూత్ నాయకుల పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పనిచేయాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు పార్టీ పోలింగ్ బూత్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ రాష్ట్రంలో ముగిసిన శాసనసభ ఎన్నికల్లో బూత్ స్థాయి నాయకుల కష్టం వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను పథకాలను బూత్ స్థాయి నాయకులచే ప్రారంభిస్తామని వారు అన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఇతర పథకాలను సైతం ప్రవేశపెడతామని, పార్టీ కోసం కష్ట కాలంలో పని చేసిన నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటామని, కార్యకర్తలకు అన్ని విధాల న్యాయం చేకూరేల కార్యాచరణ రూపొందిస్తున్నామని సమావేశంలో ఖర్గే తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, బూడిద శంకర్, నాయకులు మాసు సంతోష్, జావిద్ ఖాన్, వేల్పుల శంకర్, నరసింహ తిరుపతి, మామిడి గట్టు శ్రీనివాస్, మహిళా నాయకురాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద నూతన గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు

**కౌటాల జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గురువారం హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసిన డా. పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత గ్యాస్ కనెక్షన్ తో పాటు సిలిండరు, స్టవ్వు, పైపు మరియు రెగ్యులేటర్ ఇవ్వడం సంతోషకరం అని గ్యాస్ కనెక్షన్ లేని వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరులే వానుపటేల్, జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, సర్పంచ్ సుశీల్ మండల్, పెద్దపల్లి భీమన్న, కుంచాల విజయ్, పులిబోగే బండు రావు, ఆదే చందు, ఎల్ములే మధుకర్, ఎగ్గెటి శంకర్, మేకల తిరుపతి, బూర్ల రవి, కారెం సతీష్, చందన్ కడే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## నేను కచ్చితంగా ఓటు వేస్తాననే భావన ప్రతి ఒక్కరిలో కలగాలి

### మందమర్రి మండల తహసీల్దార్ చంద్రశేఖర్

**మందమర్రి టౌన్, జనవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

నీటి చుక్కలన్నీ కలిస్తేనే సముద్రం అవుతుందని, అలాగే అందరూ ఓటు వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుందని, నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే భావన ప్రతి ఒక్కరిలో రావాలని మందమర్రి మండల తహసీల్దార్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులతో కలిసి తహసీల్దార్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు 2011 నుండి ప్రతి సంవత్సరం 25 జనవరి న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, ఈ రోజున ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు ఓటు ప్రాధాన్యత గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఎన్నికలలో తమ ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు జరుపుకుంటున్నదే జాతీయ ఓటర్ల దినోత్సవమని అన్నారు. కొత్త ఓటర్లను ప్రోత్సహించడం, ఓటరు నమోదును పెంచి ప్రజాస్వామ్యానికి నాంది పలికే ఓటు శక్తి, ప్రాముఖ్యతను తెలిపి, దేశ పురోగమనానికి ప్రతి పౌరులు ఓటు హక్కు కల్పించుకోవలనే ధ్యేయమే జాతీయ ఓటర్ల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. మన ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని, ఓటు హక్కు ద్వారా సమర్థ వంతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి పోలింగ్ ఏరియాలో ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఓటు లేని వారు, బదిలీపై వచ్చిన వారు తమ ఏరియాలోని పోలింగ్ బూత్ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని మండల తహశీల్దార్ చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, గిర్దవార్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.






## అయ్యప్ప గురుస్వామి తాటికొండ రంగచారీకి ఘనంగా నివాళులు అర్పించిన ముస్లిం మైనారిటీ సోదరులు



**రామకృష్ణాపూర్, జనవరి 25, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణపూర్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయ్యప్ప గురు స్వామి కీర్తి శేషులు. రంగాచారి గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో మరణించడం జరిగింది. వారి యొక్క పార్థిహ దేహాన్ని అశోక్ నగర్ లో వారి గృహానికి వెళ్లి పుష్ప హారం తో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసి తధానంతరం రంగాచారితో ఉన్నటువంటి అనుబంధాన్ని అబ్దుల్ ఆజిజ్ గుర్తు చేసుకోవడం జరిగింది, రామకృష్ణాపూర్ పట్టణంలో ఎంతోమంది అయ్యప్ప స్వాములను దేశంలో ఉన్నటువంటి వివిధ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడంతోపాటు కుల, మతాలకు అతీతంగా అందరికీ సహాయ సహకారాలు, వృత్తి పట్ల నిబద్ధత కలిగి అందరితో కలగోల్పుగా ఉండేవాడని ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ఇఫ్తార్ దావత్ ఏర్పాటు చేసేవాడని అలాంటి మంచి మనిషి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని తను లేని లోటును పూడ్చలేనిదని వారు ఎక్కడున్నా తన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కో - ఆప్షన్ సభ్యులు యాకుబ్ అలీ, ఖాజా షరీఫ్, పాషా, తహర్, ఇస్మాయిల్, బిలాల్, మదీనా మస్జీద్ ఇమామ్ లు. అబ్దుల్ ఆజిజ్, అక్బార్ అలీ పాల్గొనడం జరిగింది.

## వారం వ్యవధిలోనే ఇద్దరు ఉద్యోగులను కోల్పోవడం బాధాకరం

### డివైఎస్ఈ సివిల్ అధికారి శ్రీధర్

**రామకృష్ణాపూర్, జనవరి 25, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయంలో ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న రంగాచారి బుధవారం హైదరాబాద్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించారు, కేవలం వారం వ్యవధిలోని తమ తోటి ఉద్యోగులు ఇద్దరు ఆకస్మికంగా మరణించడంతో సివిల్ కార్యాలయంలో విషాదఛాయలు అలుముకున్నాయి, శుక్రవారం ఉదయం సివిల్ కార్యాలయం చారి మృతికి సంతాపం పాటించి ఆయన ఇంటి వద్దకు వెళ్లి పార్తివ దేహంకు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా డివైఎస్ఈ సివిల్ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. గత మూడు రోజుల క్రితమే ఈ కార్యాలయంలో పనిచేస్తున్న తమ తోటి ఉద్యోగి నల్లూరి శంకర్ మృతి చెంది మూడు రోజుల వ్యవధిలోనే మరో ఉద్యోగి ఆకస్మిక మృతితో సివిల్ కార్యాలయం లో పనిచేస్తున్న తోటి ఉద్యోగులు దిగ్భ్రాంతికి లోనయ్యారు, రంగా చారి మేస్త్రిగా విధి నిర్వహణలో తమతోటి వారికి పనులలో సలహాలు సూచనలు ఇస్తూ సివిల్ కార్యాలయంలో ఎ కార్యక్రమం నిర్వహించిన ముందుండి నడిపించే వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తు అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి వరి అంజి ప్రసాద్



**సోన్, జనవరి 25 సూర్య మేజర్ న్యూస్:**

క్షేత్ర పర్యటనలో భాగంగా సోన్ గ్రామం లో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ వరి పొలాలను సందర్శించి వరి లో మోగిపురుగు, జింక్ లోప లక్షణాలు గమనించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ మాట్లాడుతూ వేసంగిలో వరి పంట వేసేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మోగి పురుగు, జింకు లోప లక్షణాలను సోకకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ముదురు నాటు నాటేటప్పుడు నారు కొనలను తుంచి వేయాలని, నాట్లు వేసిన 10 నుంచి 15 రోజుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఎకరానికి 10 కిలోల చొప్పున లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు ఎకరానికి 8 కిలోలు లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 0.4జీ గుళికలు 4 కిలోలు చల్లుకోవాలని సూచించారు.ఉధృతి ఎకువగా ఉన్నప్పుడు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్పీ 400 గ్రాములు ఎకరాకు లేదా ప్రొఫెనఫోస్ 400 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారీ చేసుకోవాలని అన్నారు.వరి లో జింక్ లోపసాధారణంగా ప్రధాన పొలంలో నాటిన రెండు నుంచి నాలుగు వారాలలో జింకు లోప లక్షణాలు కనిపిస్తాయి.మొక్కలు గిడసబారుతాయి. గిడస బారిన మొక్కలపై ఆకులపై బ్రౌన్ ఇటుక రంగు మచ్చలు కనిపిస్తాయి.మొక్కలు అసహజంగా పెరుగుతాయి.పొలంలో అక్కడక్కడ అంతగా ఎన్నుకొని మొక్కలు ఉంటాయి.నత్రజని ఎరువులు వేసిన పైరు పచ్చపడదు.కావున ఎకరానికి 400 గ్రాముల జింక్ పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినోద్, శాస్త్రవేత్త విజయ్ , వ్యవసాయ విస్తరణ అధికారి అంబాజి , రైతులు వెంకటరమణ, శ్రీనివాస్, రాజేశ్వర్,శ్రీనివాస్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి పౌరుడు విధిగా ఉపయోగించుకోవాలి

### ఓటు హక్కు మన జన్మ హక్కు- తాసిల్దార్ శివరాజ్

**సోన్, జనవరి 25 సూర్య మేజర్ న్యూస్:**

ఓటు హక్కును ప్రతి పౌరుడు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ శివరాజ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ శివరాజ్ ఓటు హక్కు మన జన్మకు అని, ప్రతి పౌరుడు ఓటు హక్కును విధిగా ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సోన్, మాదాపూర్ తదితర గ్రామాలలో అధికారులు పాఠశాల విద్యార్థులచే, నినాదాలు చేస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఊరేగింపు చేశారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు తమ జన్మ హక్కు అంటూ, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును ఉపయోగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, ఆర్ ఐ రఫిక్, ఏపీవో మంజుల, ఐకెపి ఏపిఎం గంగామణి, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది, ఉపాధ్యాయులు, ఐకెపి సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పశువులను గోశాలకు తరలించాలి ... ఖానాపూర్ ప్రజల డిమాండ్

**ఖానాపూర్ టౌన్ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పశువులు రోడ్లపై తిరుగుతూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని, ప్రమాదాలకు కారణమవుతున్నాయని పలువురు అంటున్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న పశువులను తక్షణమే గోశాలకు తరలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపాలిటీ వారికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని, మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. అమాయక మూగజీవులు బయట ప్లాస్టిక్ కవర్లలో పారవేసిన వ్యర్థపదార్థాలను ప్లాస్టిక్ కవర్ తో సహా తిని మృత్యువాత పడుతున్నాయని అన్నారు. పెంపకం దారులు పశువులను పోషించకుండా రోడ్డుమీద వదిలి పెడుతున్నారని దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు, పశువులకు మృతి ఘోష ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ వారు స్పందించి తక్షణమే పశువులను గోశాలకు తరలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సీఎం సలహాదారులను కలిసిన డీసీసీ అధ్యక్షులు

**నిర్మల్ జనవరి 25, సూర్య మేజర్ న్యూస్**

డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారాల ప్రధాన సలహాదారుడు నరేందర్ రెడ్డిని, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సలహాదారులుగా నియామకం కావడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అంతకుముందు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, శ్రీహరి రావులను కలుసుకున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు.

# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం

**ఖానాపూర్ జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్ హాలులో ఆటో డ్రైవర్స్ అందరికీ, రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ పై ఎస్సై లింబాద్రి అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోపై జీవనం సాగించే ప్రతి డ్రైవర్ బాధ్యతగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్ సి సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని తెలియజేసినారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత అంశాలను దృష్టిలో పెట్టుకొని ఆటో నడపాలని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా వారిని సురక్షితంగా వారి గమ్యస్థానానికి చేర్చాలని తెలిపినారు.

# అంతర్జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ర్యాలీ

**నిర్మల్ జనవరి 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం నుండి శివాజీ చౌక్ వరకు గురువారం ఉదయం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిశోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది

**నిర్మల్ జనవరి 25, సూర్య మేజర్ న్యూస్**



ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని బిజెపి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు భూమయ్య అన్నారు. గురువారం 12 గంటలకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని గెలాక్సీ ఫంక్షన్ హాల్ లో ఓటు హక్కు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకొని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు.

# కేజీబీవీలో ఓటరు దినోత్సవంపై ప్రతిజ్ఞ

**నిర్మల్ జనవరి 25, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని అర్బన్ కేజీబీవీ పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మానవహారం నిర్వహించి ఓటుపై ప్రతిజ్ఞను చేశారు. ఓటు వజ్రాయుధమని పాఠశాల ప్రత్యేక అధికారి సుజాత ఓటు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాకాల గీత రాణి, స్వప్న తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి

**బెల్లంపల్లి టౌన్, జనవరి 25 సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో జూనియర్ కళాశాల, క్రీడా గ్రౌండ్ మైదానం, అలాగే తాండూర్ ఐబిలో బుధవారం, శనివారం మార్కెట్లో సులబ్ కాంప్లెక్స్ ,టాయిలెట్స్, కిష్టంపేట గ్రామ పంచాయితీని దత్తత ఇసుకున్నందున అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు తాండూరు మండల నాయకులు తాళ్ళపల్లి శంకర్ గౌడ్, సార్ల రమేష్,తాండూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, సాలిగామ మల్లేష్ లు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# గత 5 నెలలుగా వేతనాలు లేవు

**నిర్మల్ జనవరి 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో సీఆర్టీ, పీజీ సీఆర్టీలకు కొన్ని నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవలే జిల్లా పరిధిలోని ఆయా కేజీబీవీలో 63 మందిని రాతపరీక్ష ద్వారా ఎంపిక చేశారు. వీరిని గత ఆగస్టు 13వ తేదీన నియమకాలు చేశారు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఐదు నెలల వేతనాలు అందలేదు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పూర్తిచేయని రోడ్డుపనులు.. ప్రజలకు ఇక్కట్లు

**నిర్మల్ జనవరి 25, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని నటరాజ్ మిల్ నుండి సోఫినగర్ వరకు చేపట్టాల్సిన బీటీ రోడ్డును సగం వరకే పూర్తిచేసి మధ్యలో వదిలేశారు. దీంతో ఆ రోడ్డు మార్గం ద్వారా నడిచే వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్డు నిర్మాణాన్ని సకాలంలో పూర్తిచేయాల్సిన అధికారులు ఇలా అర్ధంతరంగా మధ్యలోనే ఆపివేయడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరుతున్నారు.

## ఓటరు దినోత్సవం సందర్భంగా పలువురికి సన్మానం

**నిర్మల్ జనవరి 25, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లను సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఓటును వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు ఉన్నారు.